**ఆంధ్రభూమి దినపత్రిక ఉగాది కథల పోటీలో ఎంపికైన కథ**

# తత్వం

- వై.రుక్మిణీదేవి

గుమ్మం ఇవతల చెల్లాచెదరుగా పరుచుకున్న పింగాణీ పెంకుల్ని స్పాంజితో అద్ది చేటలోకి తీసుకుంటున్న పైడమ్మ చెవులకు గదిలో జరుగుతున్న సంభాషణ స్పష్టంగా వినిపిస్తోంది.

"అమ్మకు నేను తప్ప ఇంకెవరున్నారు చెప్పు? కష్టకాలంలో నేను కాక ఇంకెవ్వరు ఆదుకుంటారామెను?' సౌమ్యంగా, మెల్లగా అన్నాడు శ్రీకాంత్.

"మీరుకాక ఆవిడగారికి చాలామంది ఉన్నారు. అంతా నాదేనని పూసుకుని పసితనం నుంచీ పెళ్లిదాకా చూసిన ఆడపిల్ల లేదా? లక్షల్లో సాయం చేసి లక్షణంగా ఇల్లు ఏర్పరచిన తమ్ముడు లేడా?" కీర్తి కంఠంలో అంతులేని విసుగు.

"అమ్మ ఎప్పుడైనా వూరు విడిచివచ్చి మన దగ్గర పట్టుమని నెలరోజులైనా ఉందా?"

"ఎందుకుంటారు? అక్కడ రాబళ్లు రాబట్టుకుని, అందుకునేవాళ్లకి అందిచ్చొద్దూ?'' వెటకారంగా అంది కీర్తి.

"అది ఆమె ఇష్టం. మనదేమన్నా తీసుకుపోయి వాళ్లకిస్తోందా? ఇలాంటి సమయంలో అవన్నీ పట్టుక్కూర్చుంటే...'

"మాట్లాడకండిక...'' గద్దించింది కీర్తి.

"మనసు పెట్టి ప్రాబ్లెం గురించి ఆలోచించు కీర్తి. ఆ వూళ్లో వైద్య సదుపాయం లేదన్నది మనకు తెలిసిన విషయమే కదా?''

"అక్కడ సదుపాయం లేకపోతే ఏ హాస్పిటల్‌లోనో, ఆశ్రమంలోనో పెట్టేయవచ్చుగా?''

"అమ్మకి హాస్పిటల్ అంటే అంటే అస్సలు ఇష్టముండదు. పైగా ఆరువారాలు బెడ్‌రెస్ట్ అన్నారట. అన్నిరోజులు హాస్పిటల్‌లో ఆమె ఉండలేదు. అందుకనే...'' నసిగాడు శ్రీకాంత్.

"ఇష్టాలు...అయిష్టాలు అంటూ ఇక్కడికొచ్చి ఎవరినెత్తిన ఎక్కుదామనీ... ఇంట్లో పసికూనని పెట్టుకుని ఒక పేషెంట్‌ని మేనేజ్ చేస్తూ ఎలా కూర్చోగలం?''

"కాలు ఫ్రాక్చర్ అయిందే తప్ప అమ్మ రోగంతో తీసుకుంటున్న పేషెంట్ కాదు?''

'శాంతమ్మగారికి దెబ్బ తగిలిందా? అయ్యో పాపం? ఆ తల్లికెంత కష్టమొచ్చిపడింది?' పరాకుగా పెంకులు వత్తుతున్న పైడమ్మ చూపుడు వేలి చివర్లో సూదిలాగున్న పింగాణీ ముక్క దిగబడింది.

"అబ్బా...'' బాధగా మూలుగుతూ స్పాంజిని పడేసి ఆ పింగాణి ముక్క చివర పుచ్చుకుని పెదాలు బిగబట్టి లాగేసింది.

ఆ ముక్క బైటపడగానే బుసబుసమంటూ రక్తం బైటికొచ్చింది.

గబగబా నడుస్తూ బాల్కనీలోకి వెళ్లి చేతిని పంపుకింద వుంచింది.

రక్తంతో కలిసి నీళ్లుకూడా ఎర్రబడి కిందకు జారాయి. ఇవతలికి వచ్చి గట్టుమీదున్న ముగ్గు చిప్పలోంచి ముగ్గునుతీసి గాయంమీద నొక్కి పెట్టింది.

ఒక నిముషం గడిచాక ముగ్గు గాయానికి అంటుకుని రక్తం కారడం ఆగింది.

రక్తం కారడం ఆగగానే గది ముందుకు వచ్చి ముక్కలన్నిటినీ జాగ్రత్తగా తీసి తీసుకెళ్లి డస్ట్‌బిన్‌లో పడేసింది.

అప్పటికి కీర్తి విసురుగా రూంలోంచి వచ్చేసి "వెధవ సంత... ఇన్ని ఇక్కట్లతో ఈ మాయదారి కాపురం చేయడం నావల్లకాదు. నా దారిన నేను పోతా. మీ ఇష్టం వచ్చినట్లు చేసుకుందురుగానీ'' అని సణుక్కుంటూ "ఏయ్ పైడమ్మా... ఏం చేస్తున్నావ్?'' అంటూ కేకేసింది.

"ఈడున్నానమ్మా... సెయ్యి కోసకపోతే...'' అని జవాబిచ్చి మంట పుడుతున్న చేతిని వూదుకో సాగింది పైడమ్మ.

"కోసుకుపోయిందా. ఎలా?'' అడుగుతూనే బాల్కనీలోకి వచ్చింది కీర్తి.

"కప్పు పగిలిపోయిందికదమ్మా. ఆ ముక్కలను తీస్తుంటే కస్సున దిగింది'' చెయ్యి విదిలిస్తూ అంది.

"ఒళ్లూపై తెలీకుండా పనులు చేస్తే అంతే మరి. ఇప్పుడు కరెంటు కూడా పోయి తగలడింది'' విసుక్కుంటూ లోపలికి వెళ్లి బాండెయిడ్ ప్లాస్టర్ తెచ్చి పైడమ్మకిచ్చి "అది చుట్టుకో వేలికి. పని త్వరగా సాగాలివాళ'' అంది.

పైడమ్మ వేలికి ప్లాస్టర్ చుట్టుకుని పనిలోకి దిగింది.

సింకులోని అంట్లన్నీ బేసిన్‌లోకి తీసుకుని మోరీలో చేర్చి చేయి చురుక్కుమంటున్నా పట్టించుకోకుండా చకచకా తోమడం మొదపెట్టింది.

పనిచేస్తుందన్న మాటేగానీ పైడమ్మ మనసంతా పెద్దమ్మగారి చుట్టే తిరగసాగింది. శాంతమ్మగారు పేరుకు తగ్గట్టే మహా దొడ్డ మనిషి. కడుపు జూసి అన్నం పెట్టే అన్నపూర్ణమ్మ. ఆ తల్లిని దేవుడు సల్లగానే సూడాల!


"ఆ తల్లికీకట్టం ఎట్టా వచ్చిపడ్డదో మాయదారిది. కట్టవొచ్చిందే అనుకో కన్నతల్లి లాంటి ఆవిడని చూస్కోటానికి ఇంత రాదాంతం జెయ్యాలా ఈ కీర్తమ్మ. ఎవరూ లేనట్టు ఆయమ్మని ఆస్పటాలు పాల్జేయడం నేయంగా అనిపిత్తందా ఈ కీర్తమ్మకి? పోనీ ఆ తల్లి సేవ నేజేసుకుంటా అనే సొతంతరం నా ఘటానికి లేదాయె. అసలీ కీర్తమ్మలో ఉండది మడిసి గుండేనా?'' కళ్లల్లో నీళ్లు చిప్పిల్లుకురాగా పమిటతో కళ్లొత్తుకుంది పైడమ్మ.

చీర అంచుకున్న జరీ అంచు తనను పలకరించినట్లు అనిపించి దానికేసి కొన్నిక్షణాలు తదేకంగా చూసి కళ్లకద్దుకుని "నా బంగార్తల్లి! అంసలంచు సీర కొనుక్కోటానికి యీలు పట్టంలేదమ్మా'' అనంటే తను కట్టుకున్న సీర మర్నాడిచ్చేసింది.

అప్పిణ్ణించి ఏ పెళ్లికెళ్లినా ఏ దావతుకెళ్లినా ఈ సీరే గట్టుకుని పోతాండా. ఆయమ్మ రుణం ఏనాటికి దీర్చుకోను?

"పైడమ్మా! ఇకా గిన్నెలు దగ్గరే ఉన్నావా?" కీర్తి కేకతో ఉలిక్కిపడి-

"అయిపోయిందమ్మా... వచ్చేత్తాండా" అని గిన్నెలు గబగబా కడగసాగింది.



"ఇడ్లీలోకి కొబ్బరి పచ్చడి రుబ్బాలి. కరెంటు ఇంకా రాలేదు. తెములు త్వరగా" చిరాగ్గా అరిచింది.

గిన్నెల్ని కిచెన్‌లోకి తీసుకొచ్చి "సెయ్యేల్ల య్యేట్టు లేదమ్మా" అన్నది చేతిని చూసుకుంటూ. అప్పటికే పెంకు గుచ్చుకున్న వేలు లావుగా వాచింది.

కీర్తి వేలునైనా చూడకుండా "అన్నీ తయారు చేసుకున్నాగా. రోట్లో పడేసి ఒక తిప్పు తిప్పడమేగా? కొబ్బరిచట్నీ లేకపోతే ఇడ్లీ అసలు తినలేం" అన్నది.

బిక్కమొహం వేసుకుని తప్పనిసరిగా కొబ్బరి ముక్కలు, మిరపకాయలు, చింతపండు వుంచిన స్టీలు గిన్నెను తీసుకుని రోటి దగ్గరకు నడిచింది.

రోజూ వాడకం లేక రోలూ, పొత్రం దుమ్ము కొట్టుకుని పోయి ఉన్నాయి. వాటిని కడగడంతో వేలి ప్లాస్టర్ వూడిపోయి గాయం రేగి నొప్పి, మంట ఎక్కువ కాగా పళ్ల బిగువున నిలదొక్కుకుని పచ్చడి రుబ్బటం సాగించింది.

రుబ్బుతూనే మళ్లీ గతంలోకి జారుకుంది. 'పాపం! పెద్దమ్మగారు ఈ మాతల్లిని కూతురికంటే ఎక్కువగా సూసుకునేటోళ్లు. ఈ కీర్తమ్మ మాతల్లి ఏ నచ్చిత్రాన బుట్టిందోగానీ ఒకరి బాధ నర్థం చేసుకునేదిలేదు. ఈ వయసులో పెద్దమ్మగారికి బువ్వ, కాసింత బట్టే కదా గావాల్సింది. దానికోసమే ఆయమ్మ ఇక్కడకొచ్చినప్పుడల్లా తగువేసుకుని పట్టుమని పదినాళ్లయినా ఉండనీయకుండా తిరుగు పయానం గట్టించేసిది. నాలుగురోజులు కుదురయ్యేదాకా కొడుకింట్లో ఉంటానికి నోసుకోలేదా తల్లి. ఇదేడి అన్యాయం? ఈ అయ్యగారు ఏడాది కూనగా ఉండగా పెద్దయ్యగారు కాలం సేశారంట. అప్పిట్నుంచీ ఈ అయ్యగార్ని కళ్లల్లో యెట్టుకుని ఇంతోణ్ణి జేసినారంట.

"బాగా మెత్తగా రుబ్బు. ఉప్పు నేను కలుపుకుంటాలే" లోపల్నుంచి కేకేసింది కీర్తి.

ఆ ఆలోచనల్లోంచి బయటపడి "ఇదిగో నమ్మా... ఇంకో నాలుగు తిప్పులు తిప్పి తెచ్చేత్తా" అని గబగబా రుబ్బసాగింది.

★★★

సాయంత్రం పని కానిచ్చుకుని వెళ్లబోతూ "నాకో నెల సెలవు కావాలమ్మా. ఆ నెలరోజులు మా మరదలొచ్చి పని సేస్తది" అంది పైడమ్మ.


"నెలరోజులా? ఏవంత రాచకార్యం వచ్చిపడింది" చదువుతున్న మేగజైన్‌ని పక్కన పడేసి మొహం చిట్లించి అడిగింది కీర్తి.

"మాయత్త లంకమ్మ తిరణాలకెల్లి కాల్భారి గుడి పక్కన పడిపోయిందంట. ఎంత నిలదొక్కుకున్నా మడిసి కుప్పకూలిపోయి తుంటె ఎముక గాడి తప్పిందిట. డాటరు కట్టుగట్టి కొన్నాళ్లు కదలకుండా మంచంలోనే ఉండాలన్నారంట. పెద్దపానం. దగ్గరుండి జూస్కోవాలగదమ్మా మరీ?" చెప్పింది పైడమ్మ.

"ఓహో...నువ్వుగాక మీ అత్తని చూసుకునేవాళ్లు మరెవరూలేరా?" చిరాకుగా అంది.


"ఇట్టాంటి సితిలో తనానావోళ్లుగాక ఇంకెవురు సూత్తారమ్మా. కన్నకొడుకు గట్టుకున్నదానికంటే తనానావోళ్లు ఇంకెవరురుంటారమ్మా? నా మనుసెట్టా నిలుస్తది? తన శాకిరీ తన్జేసుకుని ఇన్నాళ్లూ తన తిండి తానే తినేది. ఈనాడిట్టా గాచారం వచ్చి పడింది" దీర్ఘంగా నిట్టూర్చింది.

"నీ గ్రహచారం సంగతి అటుంచి ఆ తిప్పల గురించి ఆలోచించావా?"



## ప్రతీకారం

ప్రియుడికి కోపం వస్తే ఏం జరుగుతుంది? ప్రియురాలిమీద ఏదో విధంగా పగ తీర్చుకోవాలనుకుంటాడు. ఇప్పుడు నయనతార ప్రియుడు శింబు మరో నయనతారలాంటి అమ్మాయి కోసం వెతుకుతున్నాడు. అచ్చం ఆమెలాగే ఉండే అమ్మాయిని వెదికి పట్టుకుని తమ ప్రేమ వ్యవహారాన్ని ఒక సినిమాగా రూపొందించాలనుకుంటున్నాడట. సల్మాన్‌ఖాన్‌లాగే శింబు కూడా తమ మాజీ ప్రియురాలిపై ఎలాగైనా ప్రతీకారం కోసం పావులు కదుపుతున్నాడట.




అంది కీర్తి.

"తిప్పలేంటమ్మా? మడిసినెట్టే యెల్తానంటున్నానుగా?"

"ఆ మనిషి నాకిష్టంలేదు. మర్యాద లేకుండా ఏదో వాగుతూ ఉంటుంది ఎప్పుడూ?"

"ఇంకెవుర్నన్నా జూసుకోండి మరి. తప్పనిసరయి యెల్లాల్సి వస్తుందని సెపుతున్నాగదమ్మా"

"ఆ బోడి సలహా నువ్విచ్చేదేంటి?"

"దిక్కులేని నాయత్తకి కట్టకాలంలో అండగుండాలని నా తాపాత్రయం. అంతేగానీ మీకు సల్లాలూ, సక్కట్లూ చెప్పగలదాన్నా నేను?" కళ్లనీళ్ల పర్యంతం అయిపోతూ అంది పైడమ్మ.

"ఎప్పుడూ పెట్టే నాగాలుగాక ఇదో బెడద?" ఈసడించుకుంది కీర్తి.

"అట్టా అనమాకండమ్మా. నా మొగుణ్ణి నేబుట్టేతప్పుడు జేబులో యేసుకొచ్చానా? మాయత్త కంతేకదా ఆడు బూమ్మీదబడ్డదీ. ఆ సత్తాన్ని కానుకోలేపోతే ఈ మానవ జన్మెందుకు జెప్పమ్మా. నేను గనుక్కున్నా బిడ్డల్ని. రేపాళ్లు నన్నూ జూడాలిగందా? రేపు నాగ్గూడా ఇట్టాంటి కట్టం ముంచుకు రాదని నమ్మకమేంటి? మాయత్తలాంటి ఆడజల్మమేగదా నాదికూడా. దేవుడు మనునేది ఒగటిచ్చాడుగదమ్మా. దాన్ని సండేసుకుని బతికే బతుకు ఒక బతుకేనా అమ్మా?" ఉద్వేగంతో మాట్లాడుతోంది పైడమ్మ.

"స్టాపిట్" అన్న కీర్తి కేకతో గతుక్కుమని ఆగిపోయింది.

"ఫుల్‌స్టాప్ లేకుండా ఏమిటా వాగుడు? నేనింకెవర్నన్నా పర్మినెంట్‌గా పెట్టేసుకుంటా. నువ్విచ్చాల్సిన డబ్బులిచ్చేళ్లు" కోపంతో ఊగిపోతూ అంది కీర్తి.

"ఏందీ? శార్జీలకేవన్నా సర్దుతారని నేనాశపడ్తుంటే ఇయ్యాల్సిన డబ్బులియ్యనా? ఇడ్పుడు నన్ను ఈడ్చి తన్నినా ఒగ పైస రాలదు. మీ రుణానబడిపోతానా అమ్మా? మల్లీ వచ్చి రెక్కల కట్టంమీద తీర్చేసుకుంటా. ఇప్పుడిప్పుడంటే ఇయ్యలేనమ్మా?" దీనంగా అన్నది పైడమ్మ.

"వాగుడయితే అడ్డు లేకుండా వాగగలవు. ఛీ... నిన్ను చూస్తుంటేనే అసహ్యమేస్తోంది. ఫో అవతలికి" తన ఉక్రోషాన్నంతా ఆ మాటల్లోనే వెళ్లగక్కి లేచి చరచరా గదిలోకి వెళ్లిపోయింది కీర్తి.

కొంతసేపు గదివేపు చూస్తూ నిలబడిపోయింది పైడమ్మ. ఎంతకూ కీర్తి బైటకు రాకపోవడంతో భారంగా నిట్టూర్చి "వత్తానమ్మా. ఒచ్చినప్పుడు కలుత్తా. ఆలీశం అయినా మీ డబ్బు పువ్వుల్లో పెట్టి ఇచ్చేత్తా" అని గుమ్మం దాటి వెళ్లిపోయింది.

పైడమ్మ వెళ్లి అరగంట దాటినా మనసులో పైడమ్మను తిట్టుకుంటూనే వుంది కీర్తి.

ఆ తరువాత తెల్లవారితే పనెలా సాగుతుందా అన్న ఆలోచనతో కాలుగాలిన పిల్లిలా ఇల్లంతా తిరగడం మొదలెట్టింది.

★★★

సంటోణ్ణి చంకనేసుకుని బస్సు దిగిన పైడమ్మను "ఏందే పోరీ ఇటొచ్చిసావు?" అనడిగింది అత్త అంజమ్మ.

"మీ అబ్బయ్యేవో బీమారం బోయిండు. పట్నంలో బతుకు సిరాకన్పిచ్చిందత్తా. ఆయినొచ్చేవరకు నాల్రోజులు ఈడుండి బోదావనీ ఒచ్చేసినా?"

"నువ్వెళ్లేటప్పటికి పన్లుంటాయా ఆడ? అదెవురినన్నా యెట్టేసుకుంటే?" సందేహంగా అడిగింది అంజమ్మ.

"అక్కడ మా పనోల్లకి వూనియన్ ఉందత్తా. ఎప్పుడుబడితే అప్పుడు ఎవర్నిబడితే ఆల్లనెట్టేసుకుంటే వూనియనోళ్లు ఊర్కోరు" చిన్నగా నవ్వుతూ చెప్పింది పైడమ్మ.

"అట్టాగా... దొడ్లోకెల్లి పిల్లలూ, నువ్వూ కాల్లుగడుక్కునిరండి. ఈలోగా అన్నం ఉడికిపోద్ది" అంది అంజమ్మ.

తను తెచ్చిన జిలేబీ, పకోడీ పొట్లం అత్త చేతికిచ్చి చేతి సంచిని గోడవారగా పెట్టి దొడ్లోకి దారి తీసింది పైడమ్మ.

***

నెల సెలవడిగి వెళ్లిన పైడమ్మ వాళ్లాయన భీమవరం నుంచి తిరిగి రావడంతో ఇరవై రోజులకే పట్నం వచ్చేసింది.

వూళ్లో అత్తతోపాటు కలుపు తీసి, కాయ పీకీ, మల్లెలమ్మీ... తిండికి పోను నాలుగొందలు సంపాదించుకుంది.

బస్సు దిగగానే వాళ్లాయనకీ, పిల్లలకీ, ఇంత అన్నమూ, కూర ఒండేసి ఆవేళ పనికెళ్లకుండా పిల్లల్ని కనిపెట్టుకుని ఉండమని మొగుడ్ని ఇంటి దగ్గరుంచేసి ఆత్రంగా శ్రీకాంత్ వాళ్ల ఇంటి ముందుకెళ్లి పరమాత్మను తలచుకుంటూ కాలింగ్‌బెల్ నొక్కింది.

నర్సులాగా ఉన్న ఒకావిడ తలుపు గడియ తీసి "ఎవరు కావాలి?" అని అడిగింది.

"కీర్తమ్మగారు ఉన్నారాండీ?" నర్సును నిలువెల్లా చూస్తూ అడిగింది పైడమ్మ.

"లోపలున్నారు. పిలుస్తానుండు" అంటున్న నర్సును వారిస్తూ-

"నేనే యెల్తాలెండమ్మ. నేనీడ పనిజేసే పనిమడిసినే" నర్సును తప్పించుకుంటూ లోపలకు అడుగుపెట్టింది.

"బాగుండారా అమ్మగారూ"

కూరముక్కలు పోపులో వేస్తున్న కీర్తి పైడమ్మ పలకరింపుతో వెనుదిరిగింది.

పైడమ్మను చూడగానే వెళ్తూ తను వాగిన వాగుడు గుర్తుకురాగా "ఏం? అప్పుడే వచ్చేసావ్?" అన్నది ఎత్తిపొడుపుగా.

"మాయత్త కాసంత అడుగుల్లో బడ్డదండీ. మీరేం ఇబ్బంది పడుతున్నారోననీ మాయాడమడిసి కప్పజెప్పొచ్చా" అన్నది పైడమ్మ అతి వినయంగా. "ఎవరున్నా మన పని సేత్తన్నారామ్మా?" అని అడిగింది.

పనిమనిషి కుదరలేదనీ, పని తనే చేసుకుంటున్నాననీ చెప్పడం నామోషీ అన్పించింది కీర్తనకి.

"ఎవర్నీ పెట్టుకోలేదు. నేనే చేసుకుంటున్నాను" అన్నది ఈజీగా.

"నేమడిసినెట్టెల్తానంటే వద్దంతిరి" మొహమంతా సానుభూతి నింపుకుని మెల్లగా అన్నది పైడమ్మ. అంతలోనే "ఆ నరుసమ్మెవరమ్మా" అని అడిగింది.

"మీ అత్తలాగే పెద్దమ్మగారు పడిపోయి కాలు విరగ్గొట్టుకున్నారు. కట్టుతో మంచంమీద పడున్నారు. ఆవిడగారి సేవలకే ఈ నర్సును పెట్టాం" మూతి విరుస్తూ చెప్పింది కీర్తి.

"అయ్యో అట్టాగాండీ... పెద్దమ్మగారున్నారాండీ? ఒక్కపాలి సూసొచ్చి పన్లో దిగిపోతా" రూమువేపు చూస్తూ ఆరాటంగా అంది.

"అటుపక్క రూంలో వున్నారు" సైగ చేస్తూ ముభావంగా చెప్పింది.

చప్పున రూంలోకెళ్లిపోయి "అయ్యో మీకెంత కష్టవచ్చిపడింది తల్లీ" అంటూ బావురుమంది.

"పైడీ! ఏంటా ఏడుపు? బాగానే వుందిలే నాకు" లేచి కూర్చుని ఊరడింపుగా అన్నది కాంతమ్మ. "మీ అత్తగారి పరిస్థితి ఎలా వుంది?" అని పలకరించింది.

"మాయత్త నాలుగడుగులు వేస్తోందమ్మా. మీరసలికి లేటంలేదామ్మా" ఆర్తిగా అడిగింది.

"అదిగో నాకు కర్ర ఇచ్చారు. అది పట్టుకుని నడవమన్నారు. నొప్పి పూర్తిగా తగ్గలేదింకా" సన్నగా మూలిగింది శాంతమ్మ.

"ఇక నుంచీ నేనడిపిత్తాగా" శాంతమ్మగారి చేతిని తన చేతిలోకి తీసుకుని ఆప్యాయంగా అంది.

గదిలోకి వచ్చిన నర్సు పైడమ్మ వంక చూస్తుంటే "ఈయమ్మ నాయమ్మలాంటిదమ్మా" అన్నది పైడమ్మ ఆపేక్షగా.

"ఉండండమ్మా పదినిముసాల్లో పనిగానిచ్చుకుని వచ్చేత్తా" చెంగుతో కళ్లు తుడుచుకుంటూ బైటికొచ్చి బాల్కనీలో ప్లాస్టిక్ బేసిన్ వేసుకుంటూ డైనింగ్ టేబుల్ ముందున్న కుర్చీలో కూర్చుని దుంపలు తరుగుతున్న కీర్తికేసి ఓరగా చూసింది.

సరిగ్గా అప్పుడే పైడమ్మకేసి గుర్రుగా చూసిన కీర్తి "ఈ ఇల్లు వదిలితే ఎంత నష్టమో తెలుసుకుని ఆరాటంగా పరుగెత్తుకొచ్చిట్టుంది" మనసులో హుంకరించింది.

"నా బడుగు తత్త్వం ఈయమ్మమీద కాసంత పన్జేసినట్టే ఉంది" తృప్తిగా అనుకుంటూ గిన్నెల బేసిన్ పుచ్చుకుని బాల్కనీలోకి నడిచింది పైడమ్మ.

★

## మేట్ స్కోడింగ్

మలేసియాలో 'మేట్ స్కోడింగ్' అనే కోడ్ భాషలో హోటల్స్‌లో వెయిటర్స్ కింద కొందరు గూఢచారుల్ని నియోగించింది ప్రభుత్వం. అక్కడికి వచ్చే జంటల్లో వివాహేతర సంబంధాలు, అవివాహిత స్నేహాలు ఉన్న వాళ్ల వివరాల్ని ప్రభుత్వానికి చేరవేయడం వాళ్ల పని. పట్టుబడినవాళ్లకి అక్కడి చట్టాల ప్రకారం జైలు శిక్ష వేస్తుంటారు.

## మరువలేని ప్రేమ

ఇంగ్లండ్‌లో రోగర్స్ అనే 44 సంవత్సరాల మహిళకి రెండు పెంపుడు కుక్కలు ఉండేవి. అవి చనిపోతే వాటిమీద ప్రేమని మర్చిపోలేక వాటి చితాభస్మాన్ని తన డైమండ్స్ రింగ్‌లో భద్రపరచి ధరించసాగింది. తన కుక్కలే తన ప్రపంచమనీ, తన జీవితాంతం వాటి స్మృతులే కాదు, వాటి అవశేషాలు కూడా తనను అంటి పెట్టుకుని ఉండాలని ఆమె ఆనందంతో చెప్పింది.

## జిగ్సా పజిల్

ఈనాడు ప్రపంచవ్యాప్తంగా పిల్లలకోసం జిగ్సా పజిల్స్ వ్యాపారం కోట్లను ఆర్జించి పెడుతోంది. కానీ మొట్టమొదటి జిగ్సా పజిల్ మాత్రం చిత్రంగా తయారైంది. జాన్‌సిల్స్‌బరీ అట్లాస్‌లోని ప్రపంచ పటాన్ని ఒక హార్డ్‌బోర్డ్‌మీద అతికించి ఒక సన్నని రంపంతో దేశాలన్నిటినీ విడివిడిగా కోసి తీసాడట. తరువాత వాటిని యథాతథంగా అమరిస్తే అదో చక్కని పజిల్‌లా తయారైంది.

-విమలారామం

